Regd No. N. 40 / M. 3813

ప్రతి సోమ, గురువారము వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౬

సంచిక ౭౯

10264

గోలకొండపత్రిక

విడిపత్రిక ఒక అణా

హైదరాబాదు దక్కన్

శా. శ. ౧౮౬౩ వృషసం॥ర

ఫాల్గుణ శు॥ ౧

సోమవారము

౧౯-౫-౧౩౫౧ఫ.

సింగపూరుకు రెండు మైళ్లలో యుద్ధము

డోవర్ సముద్రంలో జర్మనునౌకలపై దెబ్బలు

సింగపూరులో యుద్ధము

[illegible]

బర్మాలో యుద్ధము

[illegible]

జపానువారి విమానాలు

[illegible]

చైనాలో యుద్ధము

[illegible]

ఆస్ట్రేలియాప్రాంతమందు యుద్ధము

[illegible]

డచ్చి ఈస్టిండీసు దీవులలో యుద్ధము

[illegible]

ఫిలిప్పైనుదీవులలో యుద్ధము

[illegible]

ఆస్ట్రేలియాభయము

[illegible]

క్రొత్తగా చేరిన జపానుయుద్ధవిశేషాలు

[illegible]

డోవర్ జలసంధిలో నౌకాయుద్ధము

[illegible]

రష్యాలో యుద్ధము

[illegible]

స్థానిక వార్తలు

[illegible]

బరోడాలో ఏకపత్నీవ్రత శాసనము

[illegible]

తుంటరినావికుల అరెస్టు

[illegible]

గోలకొండపత్రిక

వృషనామ సం॥ర ఫాల్గుణశు॥ ౧ సోమవారము

రాజ్యాతిథులు

చీనాకును హిందూస్థానమునకు భౌగోళికముగానే కాక భావములందును సమానశీల వ్యసనములందును చాలా దగ్గరి బంధము కలదు. హిందూస్థాన నాగరికత ఋగ్వేదకాలమునుండి అనగా ఇంచుమించు ౭,౦౦౦ ఏండ్లనుండి ప్రారంభమైనట్టిది. చీనా నాగరికతయు ౫,౦౦౦ ఏండ్లనుండి వచ్చుచున్నది. చీనాదేశములో ౪౫ కోట్ల జనసంఖ్యయున్నది. హిందూస్థానములో ౩౯ కోట్లవరకున్నది. చీనాదేశ వైశాల్యము ౪౦ లక్షల చదరపుమైళ్లు, అనగా మొత్తము యూరపుఖండము వైశాల్యముకన్న మించిన వైశాల్యము కలది. చీనాలో ఇప్పుడు దారిద్ర్యము, కాటకము, వ్యాపించియున్నవి. హిందూస్థానమందును అదే కథ. చీనాలో మంచూరియా అను గొప్ప భూభాగమును జపాను జయించెను. ఇండో-చీనాను ఫ్రాన్సు ఎన్నడో కబళించియుండెను. ఇంగ్లీషువారు హాంకాంగ్, కాంటన్ వంటి ప్రదేశాలను ఆక్రమించుకొనిరి. రష్యా, జర్మనీ, అమెరికాలవారును కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకొనిరి. షాంఘైపట్టణము ముఖ్య పాశ్చాత్యదేశాల ఆస్తి అయిపోయినది. అట్టి షాంఘై పట్టణములో చీనావారికి ఏమాత్రమున్నూ గౌరవములేదు. అచ్చటి ముఖ్యవిహారస్థలములో "కుక్కలుకాని చీనావారుకాని లోపలికి రాగూడదు" అని వ్రాసిపెట్టినారు- మన హిందూస్థానములోని హిందూ దేవాలయముల ముందు "అస్పృశ్యులు లోపలికి రాగూడదు" అని వ్రాసిపెట్టినారు. అప్పుడప్పుడు రైల్వే డబ్బాలలోని మొదటి రెండవ దర్జాలలో తెల్లవారు కూర్చుండే హిందూస్థానీలను రానీయమన్నట్లుగా!

చీనావారు ప్రపంచానికి కొన్ని క్రొత్త విషయాలను ప్రసాదించిరి. వారే మొట్టమొదట తుపాకీమందు కనిపెట్టిరి, కాని ఆమందు వారిపైననే బాగా ప్రయోగింపబడెను. చీనావారికి నల్లమందంటే చాలా యిష్టము, మనదేశములో కల్లుకు రివాజాయున్నట్లు. చీనావారు నల్లమందు తినగూడదని వారి చక్రవర్తి ౧౦౦ ఏండ్లనాడు నిషేధించగా అందుపై నల్లమందు యుద్ధాలు జరిగెను, చీనావారు నల్లమందు సేవించుట తప్పదయ్యెను. ఆ నల్లమందు యుద్ధాలలో చీనావారి తుపాకిమందుయొక్క పరిణామము వారిపైననే బాగా ప్రయోగింపబడెను. చీనావారే మొట్టమొదట కాగితాలను చేయుటను కనిపెట్టి లోకానికి సారస్వతభిక్ష పెట్టిరి.

చీనావారు నిన్నమొన్నటివరకు హిందువులవలె జుట్లను పెంచేవారు. వారి మతము విశేషముగా బౌద్ధమతము. అందుచేత ప్రాచీనములో చీనావారు వందలకొలదిగా ఏటేట హిందూస్థానానికి వచ్చి నలందా, తక్షశిల మున్నగు విద్యాపీఠాలలో విద్యాభ్యాసము చేసుకొనిపోవుచుండిరి. మనదేశములో మాయమైపోయిన సంస్కృత గ్రంథాల తర్జుమాలు చీనాలో లభించుచున్నవి. ౨౦౦౦ ఏండ్ల క్రిందట ఆంధ్రపుంభావ సరస్వతియైయుండిన నాగార్జునుని రచనలు చీనాభాషలో లభించుచున్నవి. మూలసంస్కృత గ్రంథాలు మనదేశములో మృగ్యమైపోయినవి. చీనాభాషలో ౨౦౦౦ అక్షరములున్నవి. అచ్చుకూర్పు కేసులలో ౩౦౦౦౦ యిండ్లుండును. ఈభాషను ఉత్తరమునుండి దక్షిణముఖముగా వ్రాయుదురు.

ఇట్టి చీనాదేశముయొక్క చరిత్ర చాలా గందరగోళమైనట్టిది. జపానువారు చీనాను కబళించుటకై చాలా ప్రయత్నాలు చేయుచున్నారు. మంచూరియా అను గొప్పభాగాన్ని లాగుకొనిరి. తర్వాత ఐదేండ్లక్రిందట మంచూరియాతో తృప్తిపడక మొత్తము చీనాదేశమునే కబళించు ఉద్దేశముతో నిష్కారణముగా తోడేలు మేకపిల్లతో తగవు పెంచుకొన్నట్లుగా ఊరకనే ఆగ్రహము తెచ్చుకొని చీనాపైబడిరి. ఇట్టి సన్నివేశములో చీనాకు ఏకైక నాయకుడు బయలుదేరెను.

పరిత్రాణాయ సాధూనాం
వినాశాయచ దుష్కృతాం

ఒక మహానుభావుడు ప్రతికాలములో ప్రతిదేశములో సమయపరిస్థితులనుబట్టి బయలుదేరుచుండును. చీనాకును చాంగ్ కే షేక్ అను మహావీరుడు లభించెను.

చీనాకు తూర్పున సముద్రతీరములో చేకియాంగ్ అనునొక రాష్ట్రము కలదు- అందు ఫెంఘువా అను జిల్లా కలదు. అందు చికో అను పల్లె కలదు. ఆపల్లెలో చాంగ్ కే షేక్ క్రీ.శ. ౧౮౮౭లో జన్మించెను. ఇతడు బీదకుటుంబములో పుట్టెను. తండ్రియితని బాల్యమందే చనిపోయెను. అతి కష్టముతో ఇతడు విద్యనేర్చెను. చిన్నప్పటినుండియే ఇతనికి సైనికశిక్షణమన్న ప్రీతి హెచ్చు. అందుచేత ౧౯ ఏండ్లవయస్సునందే జపానుసేనలో కొన్ని యేండ్లు పనిచేసెను.

తర్వాత హిందూస్థానానికి గాంధీగారెట్లో, ఈజిప్టునకు జగ్లూల్ పాషా యెట్లో, ఐర్ దేశానికి డీవెలరా యెట్లో, రష్యాకు లెనిన్ ఎట్లో, ఫిలిప్పైనులకు మాన్యుయల్ క్వెజాన్ ఎట్లో, టర్కీకి కమాల్ పాషా యెట్లో, చీనాకును డాక్టరు సన్ యెట్ సెన్ అను మహానాయకుడట్టి. చాంగ్ కే షేక్ గారు ముఖ్యశిష్యులైరి. జపానుసేనను వదలిరి. చీనాలోని విప్లవసంఘములో చేరిరి. ఈవిధముగా పనిచేయుచు తుదకు ౧౯౨౬ లో చీనాసేనలకు సేనానాయకుడయ్యెను. ఇతడు సూంగువంశములోని కన్యకను పెండ్లాడెను. ఇతడప్పటికి ముస్లింమతమును కన్ఫ్యూకియానుయొక్క పితృపూజామతమును అభిమానించినవాడు. సూంగువంశమువారు కోటీశ్వరులు. కాని వారు క్రైస్తవమతమువారు. మామతములో చేరితేనే మాకన్యకనిత్తుమన్నారు. సరేఅని షేక్ గారు క్రైస్తవమతం పుచ్చుకొన్నారు. వీరిభార్య అమెరికాలో విద్యాభ్యాసము పొందినట్టిది. ఇంగ్లీషు బాగా నేర్చినట్టిది. ఈదంపతులు చీనాకు అపారమైన సేవచేసినారు.

చీనాలో కమ్యూనిస్టుపార్టీ కలదు- కాని షేక్ అందుచేరలేదు- వారిభావముతో ఇతడు భిన్నించినాడు. ఒకతడవ కమ్యూనిస్టుసైన్యము ఇతనిని "లవసెత్తు" కొనిపోయెను- చంపుదుమని బెదిరించెను- కాని షేక్ తనపట్టును వదలలేదు- తుదకు వారిభావ్యనూలను సంధిజరిగెను- షేక్ గారు మొండివాడు మనస్వి: స్వాతంత్ర్యప్రియుడు. దేశభక్తి రోమరోమమునందు గాఢముగా వ్యాపించినది. ఇతనికి మతోన్మాదము లేదు- ఏమతమున్నను ఎప్పుడైనను స్వీకరించవచ్చును, త్యజించవచ్చును. "తండ్రిమధ్వాచారి తనయుడు స్మార్తుడు తల్లి శ్రీరామానుజమతస్థురాలు." అన్నట్లుగా ఒకే చీనాకుటుంబములో తండ్రి క్రైస్తవుడును తల్లి బౌద్ధమతము దిగను కొడుకు మహమ్మదీయుడుగను ఉండవచ్చును. మతము శాంతస్వభావమునకు అడ్డమురాదు. ఈనాడు చీనాలో జాతీయోద్యమాన్ని నడుపువారిలో క్రైస్తవులే అగ్రగణ్యులై యున్నారు. షేక్ గారు క్రైస్తవులైనా పూర్వమతములోని పితృదేవతాపూజను వదలుకొన్నవారుకారు. వీరిచరిత్ర చాలా గొప్పది. భారతదేశవాసులు ముఖ్యముగా పొందదగినట్టిది. ఇట్టి చీనాస్వాతంత్ర్య మహావీరులను భారతదేశమందు అన్నిమతములవారును అన్ని రాజకీయ శాఖలవారును అన్ని వర్గములవారును హృదయపూర్వకముగా స్వాగతమిచ్చుచున్నారు.

నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభాధ్యక్షుల పర్యటనము

[ఒక విలేఖరి] మానుకోట ౧౦-౨-౪౧

ఈరోజు మధ్యాహ్నము రైలుబండిలో ఆంధ్ర మహాసభాధ్యక్షులగు శ్రీ రావి నారాయణరెడ్డిగారు పర్యటనార్థమై యిచ్చటికేతెంచిరి- స్థానిక ప్రముఖులగు శ్రీ కొమరగిరి వెంకటేశ్వరరావు, శ్రీ అప్పి వెంకటరాజయ్య, డాక్టరు గోపాలరావు, భువనగిరి నారాయణగుప్త, చేపూరి గోవిందరావుగార్లు మొదలగు స్థానిక ప్రముఖులు రైలు స్టేషనుకువచ్చి స్వాగతమొసంగిరి- తరువాత శ్రీ వేములవీరయ్యగుప్తగారి మేడపైన విడిదిఏర్పాటు చేసిరి- తాలూకా ఆంధ్రజనసంఘపక్షమున అల్పాహారవిందు యివ్వబడెను- తరువాత ౪½ గం.లనుండి కార్యక్రమము ఆరంభింపబడెను- ఈసందర్భమున శ్రీకృష్ణగ్రంథాలయము ఆర్యవైశ్య యువజనసంఘము, హిందీపాఠశాల, తాలూకా ఆంధ్రజనసంఘములను దర్శించిరి- ఉదాహృతసంస్థల పక్షమున శ్రీ అధ్యక్షులవారికి సన్మానపత్రములు సమర్పించబడెను- శ్రీ అధ్యక్షులవారు సన్మానములను వ్యక్తిపరముగాగాక ఆంధ్రమహాసభయొక్క గౌరవార్థమై స్వీకరించుచు సమర్పించినవారికి కృతజ్ఞతలను వెల్లడించిరి- మరియు గ్రంథాలయమును దర్శించినసందర్భమున గ్రంథాలయోద్యమము దేశముయొక్క అభివృద్ధికి ఎంతవరకు తోడ్పడునదియు భారతదేశము- మరియు విదేశములలోని గ్రంథాలయములు దేశమును అభివృద్ధికి తెచ్చుటలో ఎట్లుపకరించుచున్నదియు మున్నగు విషయములను తెలుపుతూ మన నిజాం రాష్ట్రములోని గ్రంథాలయములుకూడా ప్రజలయొక్క నిత్యజీవితమునందలి సమస్యలను పరిష్కరించుటకు తగిన విజ్ఞానమొసంగునవిగా నడుపబడుట ముఖ్యావసరమనియు, విద్యావంతులగువారికికూడా విజ్ఞానాభివృద్ధికికూడా ఉపయుక్తపడుచుండవలెననియు సెలవిచ్చిరి.

అనంతరము ౬గంటలకు ఆంధ్రజనసంఘసమావేశము జరిగెను. స్థానికప్రముఖులగు శ్రీ కొమరగిరి వెంకటేశ్వరరావుపంతులు, శ్రీ కొండపల్లి గోపాలరావు, శ్రీ రావులపాటి వెంకటేశ్వరరావుగారలును, మరియు ఆంధ్రజనసంఘ ముఖ్యకార్యకర్తలును, స్థానిక ప్రజలును- మొత్తము సుమారు వందమంది పాల్గొనిరి- సమావేశము ఉత్సాహపూరితముగా నుండెను- అధ్యక్షులవారు ఆంధ్రమహాసభయొక్క ఉద్దేశ్యములను గురించి చక్కగా ప్రజలకు విశదీకరించి చెప్పిరి. అనంతరము నవమాంధ్రమహాసభ వరంగల్ జిల్లాలో జరుగబోవుచున్నది- కావున ప్రజలు తప్పకుండా అన్నివిధముల సహాయము చేయవలయుననియు, ప్రస్తుతము దేశము నిగిడియున్న క్లిష్టపరిస్థితులలో ప్రజలు మిక్కిలి ధైర్యసాహసములుగలిగియుండి తమ్ముతాము రక్షించుకొనుటకు పూనియుండవలెననియు, ప్రబోధించిరి- తరువాత శ్రీ కొండపల్లి గోపాలరావుగారు (స్థానిక న్యాయవాదులు) యువకులగు శ్రీ రెడ్డిగారు ఆంధ్రమహాసభాధ్యక్షులుగానుండుట తమకు మిక్కిలి సంతోషదాయకమైన విషయమనియు దేశము వీరియాధ్వర్యములో సత్వరాభివృద్ధిని గాంచగలదనియు మహాసభలు మానుకోట తాలూకాలోనే జయప్రదముగా జరుగవలెననియు కోరుతూ వందనసమర్పణము చేసిరి- తరువాత కొమరగిరి నారాయణరావుగారుకూడా మహాసభలు జరిపేవిషయమై ప్రజలసహాయము కోరుతూ కొంతసేపు మాట్లాడిరి- ముఖ్యముగా అధ్యక్షులవారు ఆంధ్రజనసంఘము నభివృద్ధిపరచుటకును, ప్రజలనిత్యజీవితమునకు సంబంధించిన విషయములలో సహాకారమొసగుటకును కార్యకర్తలు పట్టుదలతోను ధైర్యముతోను పనిచేయవలసినదని చెప్పిరి- అనంతరము సమావేశమునకు వచ్చినవారిలో కొందరు వారికిగల సందేహములనుగురించి ప్రశ్నింపగా అధ్యక్షులవారు ఆ విశదీకృత సమాధానములను చెప్పిరి. పిమ్మట ఆంధ్రజనసంఘమువారి కృతజ్ఞతలతో సమావేశము ముగించబడెను.

నాగర్ కర్నూలు తాలూకా వెటిధర్ పల్లి రైతుల మొరకు ఫలితము

(ఒ-వి)

మండుటెండకి (దీనికే మండిటీ అని వాడుచున్నారు) ముఖ్య ప్రభుత్వమువారు కల్వకుర్తి తాలూకాలోచేర్చిన గుర్కపల్లి గ్రామమువద్ద ఆనకట్టుకట్టియున్నారు. ఈచిన్నగ్రామముదగ్గరగా వాగువున్నది. ఈచిన్నచెఱువు రైతులు కొల్లపూరులమునీరు తెచ్చుకొని తరీపంటలు పండించుకొనుచుండిరి- కాలువకట్టమునుటచే ఏటేట వ్యవసాయపు పనులు గడిచిన ౧౦సంవత్సరములనుండి ఉపయోగపడుటలేదు గాని గిర్దావర్ల దయాధర్మముపై నాధారముపడి ఒకసంవత్సరము పూర్తిగా పనులు ఒకసంవత్సరము మాఫీ యీప్రకారము రైతులు దినగండముగా గడుపుచున్నారు. మాఫీకొరకై రైతులు ఖర్చుపెట్టి యాకలకు లోనగుచున్నారు. గతసంవత్సరము దుర్వం తాలూకాదారుగారికి మాఫీకొరకై రైతులు మనవిపత్రమునుయివ్వగా దుర్వం తాలూకాదారుగారు దరఖాస్తును [illegible] పై జిల్లాఅధికారిగారి (అవ్వలుతాలూకాదార్) దగ్గర పునర్విమర్శనకు దరఖాస్తులు పెట్టుకొనిరి. మహబూబునగర్ జిల్లా ఆంధ్ర సభవారుకూడ యితర విషయములతోపాటు ఈగ్రామ రైతుల యిబ్బంది నిగూర్చి మీజేబుదారుగారికి మరియు స్థాయిసంఘమునకును తెలియజేసియుండిరి. ౧౦సంవత్సరముల క్రిందటచేసినముసాఫా మాఫీతోతిరిగి ఈసంవత్సరము ఖాయముఅయినదట. గతసంవత్సరముకొందరికి మాఫీలు మరికొందరికి రఖములు ఖాయము చేసిరట.

తాలుకుదారు మరణము

(ఒ-వి) సాహెబునగరం

శ్రీయుత వెంకోబరావు తాలుకుదారుగా నవాబు సాలార్ జంగుబహద్దర్ యిలాకాలో వుండిరి. వీరిచిన్నపదవినుండి కొద్దికాలములోనే తాలుకుదారు పదవికిదయచేసిరి. వీరిఉద్యోగకాలములో మాయిలాకా ప్రజలకు చేసినమేలు మరవరానిది. మాయిలాకాలోఉన్న రెండుజిల్లా (జాగీరు)లో వీరొకరే ఇంతపదవికెక్కిరి. కాని మాఅందరి దురదృష్టమువల్లవీరు ౨౫-౮-౧౫ గతేదిన స్వర్గస్థులైరి.

భూరి విరాళములు

ఖమ్మం (విలేఖరి) ఫిబ్రవరి ౬.

ఈదినమునకు ఉదయము దాదాపు ౧౦-౩౦ లకు శ్రీ కొమ్మినేని రోశయ్యచౌదరిగారి కుమారుడు ప్రకాశరావునకు శ్రీ కొల్లిపర వెంకటసుబ్బయ్య (వెలమలూరు) గారిపుత్రిక, కమలాకుమారినిచ్చి ఖమ్మంమెట్టు కమ్మహాస్టలు ఆవరణమునందు ప్రత్యేకముగా వేయబడిన పందిరియందు అతివైభవముగా జరిగినది. అవర్ణనీయమైన యీ వివాహము నాతవపరిస్థితులపై ప్రేక్షకులందరికిని, వధూవరులకును మంత్రార్థములు విశదపరచుచు జరిపించబడెను. యీవివాహసమయమున స్థానిక అధికారులు అందరును, దుర్వంసాహెబు, తహసీలుదారు, పోలీసు అమీనుగారు మొదలగువారందరును విచ్చేసి వధూవరుల నాశీర్వదించిరి. శ్రీ వి- రామారావుగారును యల్లాప్రగడ కృష్ణమూర్తిగారును వధూవరుల నాశీర్వదించుచూ వారిసందేశముల నొసంగిరి.

ఈసందర్భమున కనుమవలు భూరివిరాళములనదేశసంస్థలకొసంగిరి, అందు ముఖ్యముగా హరిజనసేవాసంఘమునకు రూ౧౧౧-లును కమ్మహాస్టలు గ్రంథాలయమునకు రూ౧౧౧-లును ఆంధ్ర బాలికా పాఠశాలకు రూ౧౧౧-లును హృదయపూర్వకముగా విరాళము లొసంగిరి. సాయంత్రము బలప్రదర్శనము జరుపబడెను. ఈసందర్భముననే గొప్ప విందులు ఏర్పాటుచేసినారు-

ఆంధ్రజనసంఘం ఎన్నికలు

తేది ౫ ఫర్వర్ది ౧౩౫౧ ఫసలి శుక్రవారమునాడు అత్రాపుబల్దా జిల్లాసంఘము కార్యదర్శులైన శ్రీయుత బి-రామారెడ్డిగారు, జిల్లాసంఘము కార్యకారిణీసభాసభ్యులగు శ్రీ-వి-లక్ష్మీనృసింహారావుగారియుక్తముగా ఇబ్రహీంపట్టణం ఉదయము ౭గంటలకుచేరుకొనిరి. స్థానికగ్రంథాలయమును ౧౦గంటలకు వీక్షించిరి. గ్రంథాలయభవనమునందే ఒకసమావేశము ఏర్పరచిరి. దానాధ్యక్షులు [illegible] జిల్లాసంఘముకార్యదర్శిగారి సమక్షములో ఇబ్రహీంపట్నం తాలూకా ఆంధ్రజనసంఘముయొక్క ద్వితీయవార్షిక పు ఎన్నికలు ఆరంభమై ఏకగ్రీవముగా ఈక్రిందివారు [illegible] తాలూకాలో కార్యక్రమము నడిపించుటకుగాను ఎన్నుకొనిరి.

అధ్యక్షులు శ్రీయుత చింతపల్లి హన్మంతరెడ్డిగారు, ఉపాధ్యక్షులు బొగాయతురామారావుగారు, కార్యదర్శులు బి-యాదగిరిరెడ్డిగారు, సంయుక్తకార్యదర్శి యం- చెన్నకృష్ణారావుగారు, కోశాధిపతి యెర్రమళ్ళ రామయ్యగుప్తగారు.

౧౯౪౧ జనాభా

హైదరాబాదు జనపరిగణనశాఖవారిట్లు తెలుపుచున్నారు- హైదరాబాదు రాష్ట్రములో ౧౯౪౧ జనాభా లెక్కప్రకారము ౧ కోటి ౬౩ లక్ష ౩౮ వేల ౬౨౩ మంది యున్నారు. అనగా మైసూరు తిరువాన్కూరు బరోడాలకన్నా అంతాకలిపితే యెంతయుండునో అంతమంది యున్నారు. మొత్తము ఇండియాలో నూటికి ౧౬మంది ఎక్కువైనారు. హైదరాబాదురాష్ట్రములో నెయ్యింటికి ౧౨౨ మంది యెక్కువైనారు.

మొత్తము ఇండియాలో ౩౮ కోట్ల ౯౦ లక్షల మంది యున్నారు, (ఇదుబర్మాచేరలేదు) ఇండియా వైశాల్యము ౧౫ లక్షల చదరపుమైళ్ళు ౧౬-కూడా యున్నవి- (బ్రిటీషిండియాలో ౨౯ కోట్ల ౫౦ లక్షల మంది యున్నారు. దేశీసంస్థానాలన్నింటిలో ౯ కోట్ల ౩౦ లక్షలమంది కలరు.

వివిధరాష్ట్రాలలో ప్రతిచదరపుమైలులో ఈ క్రిందివిధముగా జనులు నివసించుచున్నారు.

	౧౯౪౧.	౧౯౩౧
హైదరాబాదు	౧౯౬	౧౬౫
మొత్తము ఇండియా	౨౩౨	౨౧౫
బొంబాయిరాష్ట్రము	౨౩౦	౨౧౩
మద్రాసు ,,	౩౯౧	౩౨౮
సీ.పి.బరారు ,,	౧౫౯	౧౩౪
పంజాబు ,,	౨౭౦	౨౩౯
బెంగాలు ,,	౭౭౯	౬౪౬
మైసూరు ,,	౨౪౧	౨౨౮
కొచ్చిన్ ,,	౯౬౨	౮౧౪

హైదరాబాదురాష్ట్రములో గుల్బర్గా అన్నింటికన్న పెద్దసంఖ్యగల జిల్లాగానుండెను- ఇప్పుడు కరీంనగరు పెద్దజిల్లా అయింది.

ఇండియానగరాలలో హైదరాబాదు జనసంఖ్యనుబట్టి నాల్గవది.

కలకత్తా నగరములో	౨౧లక్ష	౦౮	వేలు
బొంబాయి ,,	౧౪ ,,	౯౦	,,
మద్రాసు ,,	౭౭ ,,	౭౫	,,
హైదరాబాదు ,,	౭౨ ,,	౯౪	,,
లాహోరు ,,	౬౭ ,,	౧౨	,,
అహమ్మదాబాదు ,,	౫౯ ,,	౨	,,
ఢిల్లీ ,,	౫౩ ,,	౩౩	,,

ఇ. విద్యావ్యాప్తి యీక్రిందివిధముగా ఉన్నది.

హైదరాబాదురాష్ట్రములో నెయ్యింటికి ౧౦౭ మంది చదువువచ్చినవారున్నారు. మొత్తము ఇండియాలో నూటికి ౧౨మంది చదువువచ్చినవారు (వెయ్యింటికి ౧౨౦మంది)

బొంబాయిరాష్ట్రములో నూటికి ౧౯ చదువువచ్చినవారున్నారు.

మద్రాసురాష్ట్రము	౧౩
సీపీ బరారు ,,	౧౧
పంజాబు ,,	౧౨
బెంగాలు ,,	౧౬
మైసూరుసంస్థానం	౧౨
కొచ్చిన్ ,,	౩౫
తిరువాన్కూరు ,,	౪౭

ఇక స్త్రీవిద్య యీవిధంగా ఉన్నది.

(నూటికి)

హైదరాబాదులో	౨
బొంబాయిలో	౯
మైసూరులో	౫
కొచ్చిన్ లో	౨౪
తిరువాన్కూరు.	౩౬

ఆంధ్రకవయిత్రుల-కథకురాండ్ర సమ్మేళనము

ఆంధ్రయువతిమండలిపక్షమున రాబోవు మార్చి నెల (మార్చి) ఆంధ్రకవయిత్రులయొక్కయు కథకురాండ్రయొక్కయు సమ్మేళనము జరుపుటకు నిశ్చయింపబడినది- ఈరాష్ట్రములోని విద్యావతులందరూ తమ మాతృభాషాభిమానమును విజ్ఞానకౌశల్యములను రచనాసామర్థ్యమును వెల్లడించుటకిది చక్కనైనావకాశము కల్గింపబడినది- సోదరీమణులందరు పాల్గొనెదరని విశ్వసించుచున్నాను. పాల్గొనగోరువారు తమయొక్క నామములను చదువుకోవు కార్యములయొక్కయు కథలయొక్కయు వివరములను ఈక్రిందిఅడ్రసుకు తెలుపప్రార్థితులు.

ఇట్లు
బూ. అనంతలక్ష్మీదేవి
గౌ॥ కార్యదర్శిని
c/o బూ. రామకృష్ణారావుగారు వకీలు
సుల్తాన్ బజారు-సెంట్రలుమార్కెట్టువద్ద
హైదరాబాదు.

మీర్ ఖాదర్ అలీవారు బాలికలపాఠశాలకు కార్యదర్శిగా ఏర్పాటైనారనియు ఇదివరలో ఆపనిచేయుచున్న కే-యాం-అన్సారీగారు రాజీనామా కార్యదర్శిగా వెళ్ళుచున్నారనియు తెలియవచ్చుచున్నది.

హైద్రాబాదుబజారు దరలు

౧౫-౨-౧౯౪౧ ఫ,

అమావాస్య యగుటచే గంజుమూయబడియున్నది.

నవమాంధ్ర మహాసభ

తాత్కాలిక ఆహ్వానసంఘ స్థాపన

ఒరంగల్లు (విలేఖరి) ౩-౫-౧౩౫౧ ఫ.

ఒరంగల్ జిల్లా ఆంధ్రజనసంఘ కార్యకర్తల ఆహ్వానముప్రకారము ఈరోజు శ్రీ కాళోజి రామేశ్వరరావుగారి గృహమునందు జిల్లానాయకుల యొక్కయు, కార్యకర్తలయొక్కయు సమావేశము జరిగెను. ఈ సమావేశమునందు శ్రీ మాదిరాజు రామకోటేశ్వరరావు, శ్రీ పర్వా రంగారావు, శ్రీ గురురావు, శ్రీ కాళోజి రామేశ్వరరావు, శ్రీ అవంచ వెంకటరావు గార్లు మొదలగు స్థానికప్రముఖులు పాల్గొనిరి. ఇంకా ఖమ్మం, మధిర, మానుకోట, ఇల్లెందు, మొదలగుతాలూకాలనుండియు సుమారు ౩౦మంది కార్యకర్తలు వచ్చియుండిరి. ప్రత్యేకమైనఆహ్వానముపై సభాధ్యక్షులగు శ్రీ రావి నారాయణరెడ్డిగారు కూడా దయచేసియుండిరి- సుమారు రెండుగంటలు చర్చజరిగినతర్వాత సభాసదులందరి సమ్మతిప్రకారము నవమాంధ్రమహాసభను వరంగల్ జిల్లాలో జరుపుటకై ప్రయత్నించుటకుగాను ఒక తాత్కాలికఆహ్వానసంఘము ఏర్పాటుచేయబడెను- ఆహ్వానసంఘమునకు స్థిరరూపమొసంగబడు వరకు అవసరమగుకార్యవిధానమును జరిగించుటకుగాను అధ్యక్షులుకూడా నియమింపబడెను-

వెంటనే మహాసభలను జరుపుటకై తగియు ప్రయత్నములను చురుకుగా జరుపుటకును, ఆహ్వానసంఘమందు సభ్యులనుచేర్పించుటకును నిశ్చయింపబడెను ఇంతేగాక త్వరలో నూతననియమావళి ననుసరించి ఒరంగల్ జిల్లా కార్యనిర్వాహక సభ్యులయొక్కయు అధ్యక్షునియొక్కయు ఎన్నికలుజరుపుటకును ఈసందర్భమున చర్చింపబడెను. తలతనితలంపుగా ఆహ్వానింపబడిన ఈసమావేశమున జిల్లాలోని అందరు ప్రముఖనాయకులును, మహాసభాధ్యక్షులును, కార్యకర్తలును పాల్గొనుటనుమహాసభలు జయప్రదముగా ఒరంగల్ జిల్లాలో జరుపబడు ననుటకు ఒక ఉదాహరణమైయుండెను,

సమాలోచనాంతరము ఏర్పాటు చేయబడిన తాత్కాలిక ఆహ్వానసంఘసభ్యులలో ముఖ్యులు క్రిందివారు:-

శ్రీ మాదిరాజు రామకోటేశ్వరరావుగారు, శ్రీ పర్వా రంగారావుగారు, శ్రీ కాళోజి రామేశ్వరరావుగారు, శ్రీ గురురావుగారు, శ్రీ కేలాది సత్యనారాయణ రావుగారు, శ్రీ కాళోజి నారాయణరావుగారు, అధ్యక్షుడు

మరియు ఒరంగల్ జిల్లాలోని తక్కినఅన్ని తాలూకాలకును ఆహ్వాన సంఘమునందు తగిన ప్రాతినిధ్య మొసంగబడెను అనంతరము ఆహ్వానించిన కార్యకర్తలపక్షమున సమావేశమునకు దయచేసిననాయకులకును కార్యకర్తలకును కృతజ్ఞతాభివందనములు సమర్పింపబడిన తరువాత సమావేశము ముగింపబడెను.

సుల్తానాబాదు

[స్వ. వి.] ౫-౫-౫౧ఫ.

ఇచ్చటికి తాలూకా కార్యాలయము మార్చబడు దినిపేరు సుగ్గలపల్లె ఇచట వేణుగోపాలస్వామిదేవాలయము కలదు. అవరాధ విచారణ మంత్రిగారు కొరాచేయు కాలములో ఇచటికివచ్చియుండిరి దేవాలయమును,మసీదును,పరిశీలించిరి. దేవాలయమున్నస్థితిపై కనికరించి కొంతరూపాయలిచ్చెదనని వాగ్దానము చేసి నోటుచేసుకొనిరి. మసీదుకు తలుపులులేవని దయతో కొంతరూపాయలిచ్చెదమనిరి. రూపాయలువచ్చినవి. తలుపులుకూడా పనిముగిసినది-

గ్రంథాలయము

గ్రామమధ్యన వేణుగోపాలాంధ్రభాషానిలయముకలదు. ఇది కరీంనగరంజిల్లా లోకెల్లనిఅవర్యగ్రంథాలయము. మంచిభవనము కలదు- కుర్చీలు మేజాలుకలవు. ౩౦౦ గ్రంథములు కలవు ప్రతిదినము ౨౦-౨౫ పాఠకులువచ్చి పత్రికలు చదువుదురు ఇయ్య పదయు గానదముచున్నది-దీనికి కారణము అధ్యక్షుల,కార్యదర్శుల,సభ్యుల భాషాభిమానము, భక్తిశ్రద్ధలే? స్థానికవకీలుగారగు శ్రీ పురుషోత్తమ రావుగారుఅధ్యక్షులు, వీరు నిరాడంబరులేగాక, భాషాభిమాని,సత్యవాది-దేశాభిమానమునుఆదరించువారు. శ్రీ రఘునాధరావుగారుదేశముఖ కార్యదర్శి-సభ్యులు మిగతా వీరందరిప్రోత్సాహముకల్ల ఒకనాటకము గుత్తతీసుకొని గ్రంథాలయానికి కొంతరూపాయిలు ప్రోగుచేసిరి,

నిటకఅవ్వు

ఈసంవత్సరము వర్షాకాలమునందుచే చెరువు కుంటలలో నీరులేదు బావులలోకూడ ఇప్పుడే లభించుటలేదు పశువులకు మేత లభ్యములు లేకుండెనని ఇప్పుడే చూచుచున్నవి ఈ సంవత్సరము అధికముగా తాగినన్ని, ఈ విషయము కల్లప్పుడుముగ వ్యాపించినది.

కరీంనగరం వార్తలు

[స్వ. వి.] ౨౧-౪-౫౧ ఫ

ధాన్యముధరలు విపరీతముగ పెరిగిపోవుచున్నవి మండలాధికారిగారు తగుకట్టుదిట్టములు చేసినారు.

గ్రంథాలయము

శ్రీ కృష్ణదేవరాయాంధ్రభాషానిలయము గాఢనిద్రావస్థయందియున్నట్లు సూచనలు కనబడుచున్నవి. కార్యదర్శి శ్రీ పోల్కంపల్లివారు ప్రతినమున్నచ్చును యువకులకు ఉత్సాహము కలుగుటకు వ్యాడ్మింటన్ కోర్టు నిర్మించనున్నారు. స్థానికులకుపూర్వమువలె ఉత్సాహములేక ముందు జరిగినట్లు పనిజరుగుటలేదు.

హరిజనహాస్టల్

దేశబాధురంధరులగు శ్రీ రామచంద్ర నహారాయి గారు హైకోర్టువకీలు శ్రీ పోల్కంపల్లి వెంకటరామారావుగారు అమితోత్సాహముతో, అతికష్టములకోర్చి హాస్టలుకు కావలసిన సామగ్రి అంతాప్రోగుచేసి కొలదికాలములోనే ముగించెదమనుకొని హరిజనపాఠశాల అడుగునే హరిజనహాస్టల్ మొదలుపెట్టిరి- కాని మండలాధికారి దానిని అప్రుదలచేసిరి నేటికి ఆరునెలలనుంచి పనిజరుగుచున్నది. హాస్టల్ ఖాళీలో హరిజనులందరు నీరుచేయుటకు పోవుదురు. ఇవిలేకున్న వారు బహుకష్టపడెదివారు, ఇటుక,రాయి,గూన అంతాదొంగలపాలగుచున్నది,

పాఠశాల

పాసలుకోయారగునరకు తాత్కాలికముగ వెరొకచోటనడుపబడుచున్న హరిజనపాఠశాలలో కొందరిదివిద్యార్థులు,విద్యార్థినులు చదువుచేయుచున్నారు-శ్రీకృష్ణమూర్తి గారి అత్యుత్సాహముతో చదువుచెప్పుచున్నారు- వీరి త్యాగము మెచ్చుకోదగినది- హరిజనపంతులమ్మకూడ అడపిల్లలకు మంచిగచదువుచెప్పుచున్నది.

మన్నెముకొండ తిరునాల

(ఉవి) ౫-౫-౫౧ఫ

మన్నెముకొండ కోహిర్ స్టేషన్కు రెండుమైళ్ళపైనున్నది. మిక్కిలి ప్రశస్తమైన స్థలము. మాఘశుద్ధ ౧౫ ఆదివారము కోటా రథోత్సవము జరిగెను. గత సంవత్సరముకన్న ప్రజాసంఖ్య కొద్దిగావుండెను. మహబూబునగరము ఆర్యసమాజప్రచారము జరుపబడెను-దేవతాదర్శనము యాత్రికులకు సరిగాదొరకలేదు-యాత్రికులకు తగుసౌకర్యములూర్చిన నేకాని బాగుండ సరిగాజరుగదు- మహబూబునగర శుద్ధ ఖాదీవస్త్రాలయపు కరపత్రములు యాత్రికులకుపంచబడినవి- సంభావనలు తగ్గియుండిను-'హరికథాకాలక్షేపము'కూడ జరుపబడినది-తిరిగిని మానుకోటలు బాగుండ సాగినది,

నిజామాబాదు

అసత్యవార్త

తేది ౧౪-౪-౧౩౫౧ఫ [౧౬-౧-౧౯౪౨]

శుక్రవారము నాటి సాయంకాలము ౬-గంటలకు నా అధ్యక్షతక్రింద నాగృహము నందు "దయానంద్ అనాథాశ్రమ" కార్యనిర్వాహకసభ జరిగెను- ఆసభయందు అనాథాశ్రమ ... డి.వి. స్వామీజీ గారు వసూలుచేయుచుండినచందా అలెక్క-లనుజాగ్రుతలేదనియు, యికమీదట వసూలుచేయరాదనియు అనాథాశ్రమమునువారు తీర్మానించినట్లు నిజామాబాదుఆర్యసమాజమంత్రిద్వారాను మరియు అనాథాశ్రమ మంత్రియైన రామచంద్రారెడ్డిగారి ద్వారాను పత్రికలలో ప్రకటింపబడినవిషయమునుపై విచారణజరిగెను- ఈసభనువిచారణార్థమై డి.వి. స్వామీజీని హైదరాబాదునుండి నిజామాబాదునుపిలిపించియుంటిమి- వారు నాటిసభనువచ్చేసియుండిరి- శ్రీమాన్ యస్, చంద్రపాల్ గారిని మరియు శ్రీమాన్ యస్‌నర్సయ్యగారిని హైదరాబాదునుండియీసభను ఆహ్వానించియుంటిమి-వారలుకూడావచ్చేసియుండిరి-

ఈసభయందు రామచంద్రారెడ్డి [దయానంద్ అనాథాశ్రమమంత్రి] గారిని పైప్రకటనమునుగురించి విచారింపగా దయానందఅనాథాశ్రమ కార్యనిర్వాహకసభ యాంతరంగికముగా చేదియుజరిగియుండలేదనియు, యిట్టి పిచ్చిప్రస్తావనలేదియు తీర్మానింపబడియుండలేదనియు జవాబుచెప్పిరి- అనాథాశ్రమనియమములకు వ్యతిరిక్తమైనను అనాథాశ్రమవారు అంతరంగికముగా ఆర్యసమాజమువారితో సభజరిపినట్లు అందుపైప్రస్తావన తీర్మానింపబడినట్లు నిజామాబాదు ఆర్యసమాజమంత్రిగారు ప్రకటించినప్రకటనకూడా శుద్ధాబద్ధమని రుజువుచేసిరి-

నేటిసభయందు"దయానందుఅనాథాశ్రమఅంతరంగికసభ డి.వి.స్వామీజీనిగురించి జరుగలేదనియు- డి.వి.స్వామీజీ గారికి వ్యతిరిక్తముగా నొకతీర్మానముతీర్మానించబడినట్లు ప్రకటించబడినప్రకటన శుద్ధాబద్ధమనియు తీర్మానింపబడినది- అనాథాశ్రమమునకు ఆర్యసమాజములో నే సంబంధములేదు- దానికి వేరేయొకసంస్థగలదు- అదిఅనాథాశ్రమమునకొరకేప్రత్యేకముగా నిర్ణయింపబడినది-

ఇట్లు,

పప్పుకిషన్‌రావు హైకోర్టువకీల్,

[ఉపాధ్యక్షుడు దయానందుఅనాథాశ్రమం]

నిజామాబాదు-


కొలనుపాకపట్టి

ఆంధ్రజనసంఘప్రచారము

(స్వ-వి)

౨౩వ బహిమన్ కె-రామారెడ్డిగారు గుండా చన్నకిష్టారెడ్డి గారలు కొలనుపాక పట్టీసంఘమునకు సభ్యులలుచేర్పుటకై తాహరాజపేటకు వెళ్లిరి-అచ్చటఐదవ ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీ కొండా వెంకటరంగారెడ్డి (అడ్వోకేటు) గారుండిరి- శ్రీ అడ్వోకేటుగారు రామచంద్రా రెడ్డిగారు ఆంధ్రోద్యమమునుగురించి మాట్లాడి అందుఎక్కువసంఖ్యలో సభ్యులగ చేరుడనికోరగ నూరుగురు ప్రాథమికసభ్యులుగ చేరిరి- ౨౫వ బహిమన్ నాడు శ్రీ చెన్నకిష్టారెడ్డిగారును రామచంద్రా రెడ్డిగారును టంగుటూరుఅను మరొకగ్రామము వెళ్ళి కొలనుపాక ఆంధ్రజన పట్టీసంఘమునకు సభ్యుల చేర్చిరి. ౨౬వ తేదిన పట్టీసంఘకార్యదర్శి కె-రామారెడ్డిగారు మంతిపురికి వెళ్లి గ్రామస్థులతో ముచ్చటించి సభ్యులనుచేర్చి గ్రామసంఘమేర్పరచిరి. ౩౦వతారీకున ఇక్కడిక్త్యయను మరొకబాగీకు గ్రామమునకు పైకార్యకర్తలువెళ్ళిపట్టీసంఘమునకు సభ్యులచేర్చిరి. ౧వఇస్ఫందారునాడు దిలావరుపురమునకువెళ్లి గ్రామస్థుల స్థితిగతులు తెలిసికొనిమంతపురి బహద్దరుపేటగ్రామమార్గమునకొలనుపాక చేరిరి-పట్టీసంఘాధ్యక్షులగు శ్రీ కృష్ణ నరసింహారెడ్డిగారు, అతుల వెంకయ్యగారు వారు కుంటకును, కద్దారమువెళ్లి సభ్యులను చేర్చుకొని వెంకటాపురము, రేణుకుంట మొదలగు గ్రామాల స్థితిగతులు తెలిసికొని ౨౮బహిమన్ కొలనుపాక చేరిరి: మూడవ ఇస్ఫందారునాడు కార్యకర్తలు యొలందరఅను గ్రామమునకువెళ్లి గ్రామసంఘప్రాముఖ్యతను తెలిపి సభ్యులనుచేర్చి గ్రామసంఘమేర్పరచి కొలనుపాకకు నాలుగవ ఇస్ఫందారుకు చేరిరి-

౫వఇస్ఫందారునాడు కార్యదర్శులు రఘునాధపురమువెళ్లి సభ్యులనుచేర్చుకొని శ్రీ వెంకటనరసుగారి శ్రీ-కె-కె ఆచార్యులగారి యుక్తముగ నాదుపల్లియను రాజపేట సంస్థానమందలి గ్రామమునువెళ్లి ఆంధ్రోద్యమప్రచారము గావించి పట్టీసంఘమునకు సభ్యులనుచేర్చుకొని ఆదేరు మాసాయిపేటనుచేరిరి. ౬వ బహిమన్ తారీకున కార్యదర్శులు పైదాపురమను గ్రామమునకువెళ్లి గ్రామస్థులతో ముచ్చటించి సభ్యులనుచేర్చిరి. ౭వ తారీకున శ్రీ ముత్యంరెడ్డిగారి యుక్తముగ రామచంద్రారెడ్డిగారు మైలారుగూడెము వచ్చిరి. ఆంధ్రమహాసభ ఉద్దేశములను తెలిపి ప్రాథమికసభ్యులనుచేర్చుకొని రామాజిపేటనుచేరి సభ్యులను చేర్చుకొని కంకుమారుపును మరొకగ్రామముచేరి ప్రాథమికసభ్యులను చేర్చుకొని కార్యదర్శులు కొలనుపాకకుచేరిరి



యుద్ధానికి పురుషులను పంపుటకు రాజాజీ ప్రచారము

ఇదివరకు మదరాసురాష్ట్ర ప్రధానిగ నుండిన శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు బెంగుళూరునుండి ఢిల్లీకి పోవుచు హిందూపురమునకు వచ్చిరి-వారితోబాటు బెజవాడ గోపాలరెడ్డి, కళావెంకటరావు, అయ్యదేవర కాళేశ్వరరావుగారలు వచ్చిరి. వారందరును కలిసి కన్యకాపరమేశ్వరీదేవాలయమునందు మహిళాసమాజమునకు పోయినపుడు రాజగోపాలాచారిగారు ఉపన్యాసము చేయుచు బ్రిటను భారతదేశమును స్వతంత్రదేశముని గుర్తించుటకు అంగీకరించినచో, స్త్రీలు దేశరక్షణకై ప్రతియింటినుండి ఒకపురుషునిపంపించుటకు అంగీకరించవలెననియు ప్రబోధించిరి-ఇపుడు ఈత్యాగమును ఒకరెక్కచేయు రాదనిరి- బానిసగానుండుట అవమానకరము. బానిసయొక్క భార్యయైయుండుట అంతకంటె అవమానకరము-కనుకనే స్వాతంత్ర్యమును కోరుచున్నాము- అని ఆచారిగారుచెప్పి-యుద్ధము ఇట్లేజరుగుచుండుచో బట్టలును ఇతరవస్తువులును కూడ చాలినంత చిక్కకుండపోవుననియు, అందువల్ల తీరికకాలములో స్త్రీలు నూలువడకవలెననియు ఆచారిగారుచెప్పిరి-యుద్ధము ఇట్లేజరుగుచుండుచో బట్టలును ఇతరవస్తువులునుకూడ చాలినంత చిక్కకుండపోవుననియు, అందువల్ల తీరికకాలములో స్త్రీలు నూలువడకవలెననియు ఆచారిగారుచెప్పిరి-విద్యాహీనులగుజనులకు విద్య చెప్పవలెననికూడ వారనిరి.

తర్వాత రాజగోపాలాచారిగారు పురపాలక సంఘ కార్యాలయమునకు పోయినపుడు అక్కడవారికి సన్మానపత్రము సమర్పించబడెను. దానికి ఆచారిగారు సమాధానమిచ్చుచు బ్రిటను భారతదేశమునెడ తనవిధిని ఇంతవరకు నెరవేర్చకపోవుటయేగాక, బడిపేదకు సరిగాపోజాలక అసలేబడిలేక నామముపెట్టిన విద్యార్థి కొంకునివలె ఇప్పటికిని అవధిని నెరవేర్చకున్నదనిరి- ఇప్పటికైనను బ్రిటను భారతదేశము స్వతంత్రమైనదని ప్రకటనచేసినచో, కోట్లకొలది భారతీయులలో మందిశరీరబలముగల ప్రతివాడును రైఫిలు చేతబట్టగలడనిరి- విమానములు, ఫిరంగులు అనవసరము, రైఫిల్సు చాలును- ఇతరదేశములమీదికిపోయి దండయాత్రచేయదలచినపుడే ఆపెద్ద ఆయుధములు అవసరము-చాలినన్ని ఆయుధములు లేకుండ చైనా పోయినలయిదేండ్లుగా పోరాడుచున్నది. బ్రిటను స్వాతంత్ర్యము నొసగినచో అత్యుత్సాహముతో భారతీయులు పదిఏండ్లు పోరాటముచేయగలరు-గాంధిమహాత్ముడును, జవహర్లాలుగారును, కాంగ్రెసు అంతయు భారతదేశమును రక్షించుటకై శత్రువునెదిరించి పోరాడవలెనుపక్షముననుచో, దేశమునకై పోరాడని వాడెవడుండునో? తాము జపాను రావలెనని కోరుటలేదు-కాని బ్రిటనుతో మాపోరాటమును మానివదలుకొనుటకుమాకిష్టములేదు- అనిఆచారిగారుచెప్పిరి- బ్రిటను జపానుల పోరాటమునకు మేము బాధ్యులముకామనివారనిరి- బ్రిటనుజపానుతోను ఇతరదేశములతోను ఎంతముఖ్యవిషయమునకైపోరాడుచున్నదో, అంతముఖ్యవిషయమును గురించియేబ్రిటనుతో మేము వివాదపడుచున్నాము-జపాను సేనలువచ్చి భారతదేశముమీద పడకుండ-హ్యామ బ్యరోనును మోయుటలో బ్రిటనుయొక్క చిక్కు-అనుఅది సూచినది- దేనికుమట్టి చిక్కులేకటుగగలవని అవిగ్రహించియేయున్నది. అనిఆచారిగారుచెప్పిరి- తర్వాత ఆచారిగారు యుద్ధకాలపుకర్తవ్యములను తెలుపుచు ప్రభుత్వమువారు చిక్కులోపడినందువల్ల పోలీసులనుయుమును మాత్రమే దేశములోశాంతిని ఈ పాలించుట, గ్రామములలో అన్ని తెగలవారలకు కలిసి భిక్ష్యమును ఇతరముల్లైన ఆహార పదార్థములను నిలవజేయుట,చెడుకొరకు వివేకముకలిగివర్తించుటవసరములనిరి. కాంగ్రెసు నాయకులు స్వార్థపరులుకారనియు, ఇపుడు కాంగ్రెసును బలపరచకుండుట,తీరా విటికిడ్డునచ్చి తెచ్చినకుండును పాగవేసికొనినట్లుండునని యు వారు ముగించిరి-

తర్వాత అప్పర్త్తైజాసనములో గొప్ప బహిరంగసభజరిగెను- అక్కడ ఉపన్యసించుచు రాజగోపాలాచారిగారు ఇపుడుదేశములో యుకులుతెలుగు,కన్నడ,తమిళ, హిందూస్థానీభాషలను నేర్చుకొనవలెనన్నను నేర్పుకొనుటకైనను చేర్చుకొనవలెనని చెప్పిరి- తర్వాత భారతదేశ స్వాతంత్ర్యసమస్యను గురించి చెప్పుచు మొట్టమొదటఆంగ్లేయులు-పరాసువారలును- వచ్చినవారలును ఈదేశమునకువ్యాపారార్థమువచ్చినపుడుప్రజలువిసియుపక్రించుకొనకుండ అప్పటిరాజులను ……సహాయపడలేదనియు లేనిచో బ్రిటీషువారలు నేడు భారతదేశమందు ఉండెడివారలేకారనియుచెప్పిరి-ఆదేవిధముగ ఇపుడుకూడప్రజలు బ్రిటీషువారుపోతేపోనిందు,జపానువారలువచ్చి ఏవిధముగా పరిపాలన సాగింతురోచూతమను భావముతోనున్నచో చాల ఉపద్రవము కలుగగలదని ఆచారిగారు హెచ్చరించిరి- స్వాతంత్ర్యములేని ప్రతినిధిసభకూడ భారమైన శక్తిగల బలముకును సమానమనిరి- బ్రిటీషువారి గాంధీజీపరిపాలనలో భారతీయులు స్వతంత్రముగానుండగలశక్తిని కోల్పోయిరి,ఇపుడు తమదేశరక్షణకై బ్రిటనుపైఆధారపడియున్నారని బ్రిటను ఈదేశమును పరిపాలించుచున్నది గాని ఈదేశప్రజలయందు అపనమ్మకముగలిగియున్నది- ప్రజలు కోట్లకొలదిరూపాయలను సైనికశాఖవ్యయమునకై చెల్లించుచున్నారు గాని కంటోన్మెంట్లు జనులు ప్రభుత్వమువారు యుద్ధములో పోరాడగల శక్తిగలవారలనుగాచేసియుండలేదు- ఆమొత్తముతోపరిగాన్యాయముచేసియుండినచో ప్రతిగ్రామము కూడ ఒక దుర్గమై యుండవలసినది-

ఈ రాముతీరాఖులలో రాజ్యము పరిస్థితులను, సాంఘికపరిస్థితులను పరిశీలించకుండ కేవలము తమకుసేవలను ఆదేశముల గురించాపోవిచ్చినందుకే బ్రిటను ఆదేశములస్వాతంత్ర్యమును కాపాడెదనని ప్రాచీపడినది- భారతదేశములోప్రజలు ఈరాము,ఈరాఖులలోనిప్రజలకంటె ఎక్కువనాగరికతగలవారలు, స్వపరిపాలనకు ఎక్కువ అర్హులు,ఎందుకనగా ప్రాచీన సంస్కృతి గలవారలు మరియు గొప్పఏండ్లు బ్రిటీషువారివల్లశిక్షణ చేయబడినారు (నవ్వు) ఇపుడు బ్రిటను భారతదేశపువాంఛితమును ఇచ్చుటకు ఒప్పుకొన్నను ఒప్పుకొనకపోయినను భారతీయులు విచారపడవలదు-యుద్ధముముగిసినతర్వాత, ప్రపంచము తమ వ్యాయమునువిచారించగలదు. ఇపుడు సరియైనవిధముగ వర్తించుకొనినాముని అప్పుడుతృప్తిగల్గియుండవచ్చును-ప్రజలుమాత్రమిపుడు తమవిధిని అలక్ష్యముచేయక గ్రామములలో సరియైనవ్యవస్థ చేసికొన్నచో కూడునేక మాడవలసిన అవసరముండదని రాజగోపాలాచారిగారు చెప్పముగించిరి- మధ్యాహ్నము ఆచారిగారు తక్కిన కాంగ్రెసునాయకులతోసహా అనంతపురమునకుపోయిరి- వారచటికి ఢిల్లీకిపోవలసిన రేడి.

ఢిల్లీకిపోవలసిన సాయంకాలము అనంతపురమందు పురపాలకసంఘమువారి ఉన్నత విద్యాలయపు ఆవరణయందు జరిగిన బహిరంగసభలో రాజగోపాలాచారిగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:-

"భారతదేశమంతయు తమపక్షమునఉన్నదని ఇంతవరకును బ్రిటీషువారలుచెప్పుచుండిరి-అట్లయిన వారలు ప్రాక్కుండప్రాంతమందుకలిగిన ఉపద్రవమును సరిగా ఎదుర్కొనలేకపోయినారు? బ్రిటను ఇంతవరకు భారతదేశము నెడ తమవిధిని నెరవేర్చలేదనియు, జపానుయొక్క శక్తి అంతకంతకు హెచ్చుచున్న సంగతిని గమనించలేదనియు కాంగ్రెసును జాతీయ నాయకులును ఇంతవరకును చెప్పుచు నేయున్నారు-జపాను యుద్ధములో గెలిచినచో, ఇంగ్లాండుబలము పోవచ్చును-కాని భారతదేశ ప్రజలు ఎక్కువగా కష్టపడవలసియుందురు-జపానుక్రింద దాస్యమునకు మనము ఒప్పుకొనజాలము-మనము దానినిఇదివరకే చాలినంత అనుభవించియున్నాము- ఇక కొంతమాత్రము అనుభవించజాలము, దానినితప్పించుటకై మనము శ్రేయోద్ధుగా యత్నించుచున్నాము. ఇంగ్లీషువారిభాష, సంస్కృతి మనకుపరిచితమైనవి-అట్టివారినే ప్రభువులుగ సహించలేనపుడు, వారలభాషఏదో, సంస్కృతిఏదో తెలియని జపానును మనమెట్లు సహింతుము?

దేశరక్షణకని ప్రభుత్వమువారు కోట్లకొలది రూపాయలువసూలుచేసి దానిని సరిగా వ్యయము చేయలేదు. వారు భారతీయులను తయారు చేయకపోవుటయేగాక, దేశరక్షణయందు భారతీయులకు శ్రద్ధయేలేకుండ చేసిరి- సైనికశాఖవ్యయమునకు కాంగ్రెసు ఆక్షేపణ చేసిందని ప్రభుత్వము కొన్నిసార్లు చెప్పిరి-ఆమాట పూర్తిగా తప్పు-సేనకై ధనము వ్యయము చేయుటను గురించి కాంగ్రెసు ఆక్షేపించియుండలేదు- కాంగ్రెసుచేసిన ఆక్షేపణయంతయు ఈదేశములో ఒక భాగము కొనిసేనపై ఖర్చుచేయుచున్నందునే-దేశభక్తియున్నవారిని సేనలో చేరనివ్వుటలేదు.

కాంగ్రెసు ముస్లింలీగులకు అభిప్రాయభేదమున్నదికావున, భారతీయప్రజలు ఏకముఖంతో పోరాడుటకు సిద్ధపడలేరనుట సరిగాదు- భారతీయులను నమ్ముటలేదని బ్రిటీషువారు చెప్పినచో సరియైనకారణమగును. స్వాతంత్ర్యమునిచ్చి, ఇంగ్లాండుఅధికారము వదలుకొన్నదని ప్రజలకు నమ్మకముకలిగించినచో ఆ ప్రజలు దుర్బలులు నిరాయుధులైనను జపానువారలని ఉపద్రవమునుండి ఆత్మరక్షణ చేసికొనుటకు విజృంభించగలరు-చైనాదేశము అంతవిక్రమమును చూపించుటకు కారణము అదిస్వతంత్రదేశమైయుండి తన స్వాతంత్ర్యమును నిలుపుకొనుటకై పోరాడుచుండుటయే- చర్చిలుగారు స్వతంత్రభారతదేశముతో మైత్రినికుదుర్చుకొన్నచో తనసామ్రాజ్యము ఉపద్రవపరిస్థితియందు పడవేసినప్పటికంటె గొప్పవారగుదురు- బర్మాలో ముస్లింలీగు అనునటువంటిసంస్థ లేదుగదా, బర్మాకు స్వాతంత్ర్యమిచ్చినారా? కాబట్టి బ్రిటీషువారు చెప్పునది నిజమైనకారణము కాదు.

బ్రిటీషువారితో మనపోరాటము సాగుచుండవలెను-బ్రిటీషువారు యుద్ధములో చిక్కుకొన్నారని మనమూరకుండవలసిన పనిలేదు- కాంగ్రెసు ఈవిషయమును గురించి విపులముగా ఆలోచించి నిర్ణయముచేసినది-బ్రిటీషువారు మనమనవిని నిరాకరించినచో, మనము సహాయనిరాకరణమును యుద్ధము ముగియువరకు సాగించుచుండవలెను-యుద్ధాంతమున మనము సరిగాపనిచేసినట్లు ప్రపంచము న్యాయమును గమనించగలదు.

బ్రిటను చైనాకు ఆయుధములను కొనుటకై లక్షలకొలదిపౌనులను పంపించుచున్నట్లే భారతదేశమునకుకూడ పంపించినచో, ఇక్కడప్రతివాడు రముకలదుర్గముకాదా? ప్రతివాడిచేతులో ఒకరైఫిలు, దానికొరకు ఒకప్రమోక్తమున్నాడని జపాను, జర్మనీలకు తెలిసినచో వారలు సంధికోరరా? క్రొత్తగా యిచ్చిన స్వాతంత్ర్యము రుపాకిమును కంటె శ్రేష్ఠముగా పనిచేయగలదు-

చైనా భారత దేశముల సంస్కృతి బంధము

"బ్రిట్ మాగజైను" అను పత్రికవారు ఫిబ్రవరి 2వతేదినాడు "భారతదేశ చైనాదేశముల సద్భావ సౌభాగ్యమను సంచిక నొకదానిని ప్రకటించిరి-అందులో చైనాదేశమునెడ సద్భావమును ప్రకటించుసందేశమొకటి జవహర్లాలునెహ్రూగారిచే పంపబడినట్టిది ప్రకటితమైనది. అదియీక్రిందివిధముగనున్నది:-

"ఇండియా చైనాలనుగురించియు, వాటి సంబంధములను, సంస్కృతులనుగురించియు మనము నుకొనినపుడు జరిగిపోయిన వేలకొలది సంగతులు ఏదినముగా మనమనస్సులలో ప్రవేశించునో చూడుము-భవిష్యత్తునందు ఈ దేశములలో ప్రతిదేశము పూర్వముకంటె గొప్పపనిచేయవలసియున్నది. ఈరెండుదేశములును తమ మేలుకొఱకును ప్రపంచముయొక్క మేలుకొఱకును సహాకారము చేయవలసియున్నది. చైనాకు సకల శుభములు కలుగుగాక!"

చందాదారులకు మనవి

……చందాలు పంపనివారలు దయచేసి చందాలు పంపి……తెలుపగలరు.

మేనేజరు, గోలకొండపత్రిక

గాంధి మహాత్ముని తపఃప్రభావ నిదర్శనము

గాంధిమహాత్ముడు లండను రౌండుటేబిల్ కాన్ఫరెన్సుకై అందునకుపోయినపుడు జరిగిన ఒక చిత్రము బిర్లాగారి డైయిరీలో ఎక్కించబడినది- ఇట్టివిశేషాలు కొన్నికలిపి "శీవ్స్ ఫ్రాం ఏ డైరీ" అనుపుస్తకముగా ప్రకటితములైనవి. అందులో ౧౯౩౧ అక్టోబరు నాటి డైయిరీలో ఎక్కించుకొనబడిన ఈక్రింది సంగతి గాంధిమహాత్ముని తపఃప్రభావమునకు నిదర్శనముగనున్నది-

ఒక్క బిటిషు ఫ్రెస్ను భారతదేశమందు సిపాయీల పితూరీ జరిగినపుడు ఆదేశములో లూటీచేసి కొన్నిరత్నములను యింటికి తెచ్చియుండెను. అవి అతనియింటిలోనే ఉంటుండెను, గాంధిమహాత్ముడు అందునకుపోయినపుడు ఆసంగతి ఆయింటివారికి తెలిసినది. గాంధిమహాత్ముని దేశము నుండి అన్యాయముగ తెచ్చినవస్తువులను తమ యింటియందుంచుకొనుట తమకుఉపద్రవకరమని వార లు అనుకొనిరి- అందుపైనయింటి ఆమెవార ...

ఇండియా రష్యాల సంబంధము

సర్ స్టాఫర్డు క్రిప్సుగారి ఆశలు

...

తుంగభద్రా ప్రాజెక్టు

ని రాజగోపాలాచారి ప్రభృతులు ఫిబ్రవరి ౩వ తేది హోసపేటనుండి బళ్లారికిచేరిరి-

బళ్లారిజిల్లాబోర్డువారు ఆచారిగారికి సన్మాన పత్రమునుసమర్పించిరి- జిల్లాబోర్డుహాలులోఆచారిగారు గాంధిమహాత్ముని బస్టును ప్రకాశము చేసిరి-

జిల్లాబోర్డువారు ఆచారిగారికిచ్చినసన్మాన పత్రమునకు ప్రత్యుత్తరమిచ్చుచు ఆచారిగారు తుంగభద్రాప్రాజెక్టునుగురించి చెప్పిరి- "నేనిప్పుడు ప్రధానమంత్రిగాలేను గనక నేను దీనినిగురించి నిర్ణయముగా మాట్లాడగలను-ఈప్రాజెక్టుయొక్క దురోదయపాలువారని బళ్లారి-కర్నూలు-అనంతపురం జిల్లాలవారుచాలాఆశతో నిరీక్షించుచున్నారు- మామంత్రివర్గమరధికారములోవుండగానే యిది కొనసాగకపోవుటకు కేవలాంతవరసబాధ్యుడనే కాని యీటంకమునుమంత్రులఅశ్రద్ధవల్ల కలుగలేదు- దీనిలో చాలాకష్టాలువున్నవి వాటినన్నిటిని తొలగించుటకు మామంత్రివర్గమువారుసర్వశక్తు లనువినియోగించి వాటినితొలగించగలిగినందుకు ...

ఆంధ్రవిశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలరుపదవి

విజయనగరం మహారాజుగారిపోటీ

...

కాంగ్రెసు కార్యనిర్వాహకసమితినుండి రాజీనామా

... సమితిసమావేశమందు విశదపరచినారు.

భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యము

సర్ స్టాఫర్డుక్రిప్సుగారు తానుఫిబ్రవరి ౯వతారీకున బ్రిస్టలులో భారతదేశమునుగురించి చెప్పిన మాటలనురూఢిపరచినట్లు అనాడేవివరణచేయుచున్నట్లుచెప్పినారు."నా అభిప్రాయము ఏమనగా భారతదేశమునకు అధినివేశప్రతిపత్తి నిచ్చెదమను మాటను ౧౯౨౯లో లార్డుఇర్విన్ గారుచెప్పిన అక్షరములలోస్పష్టముగాచెప్పుచున్నాను అనగా అధినివేశమనుదానికి బ్రిటిషుసామ్రాజ్యమందే నిలచియుండుటకుగాని లేకవేరుగా పోవుటకుగాని హక్కుండునని చెప్పుచున్నాను. అనగా సంపూర్ణ స్వాతంత్ర్యమనిఅర్థము. యుద్ధానంతరము మాకు నిచ్చెదమని వాగ్దానముచేసినచో,దానిప్రకారము ఇప్పటినుండియు సవరించుకొనవచ్చును, యుద్ధసమయములలో భారతదేశము సందేహము లేకుండ యుద్ధప్రయత్నమునందు సహకారము చేయుటకుసంసిద్ధము అయితే అట్టిసహకారము సంశయముకలుగకుండ అట్టివాగ్దానముచేసినచో లభించును."

కృష్ణానదికి మరియొక వంతెన

మద్రాసునుండి హైదరాబాదుకు దగ్గిరత్రోవ

గురజాల,ఫిబ్రవరి ౭:—

...

గోలకొండసిగరెట్ల ఖాళీడబ్బీలు

1. ఫర్వర్ది 1351 నాడు ప్రకటించినవిధముగా యిదివరకు మాదిరి గనే 290 ఖాళీడబ్బీలకు బదులుగా ఒకడబ్బా సిగరెట్లు యివ్వబడునని యిందు మూలముగా తెలుపుచున్నాము.

ది హైదరాబాదుదక్కన్ సిగరెట్ ఫ్యాక్టరీ.

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

నోటీసు

ప్యాసింజరుబండ్ల రాకపోకల మార్పులు

15 ఫిబ్రవరి 1942 ఆదివారమునుండి నెం. 2 ప్యాసింజరు మరియు మిశ్రమ్ [illegible] సంబంధించిన రైళ్ల రాకపోకల కాలములు యీక్రిందివిధముగా మార్పుచేయబడును.

2 ప్యాసింజర్		
వాడి	పోక	3-28
హైదరాబాదు డి. జి.	రాక	8.15
	పోక	8-33
సికింద్రాబాదు	రాక	9.05
	పోక	9.52
ఖాజీపేట	రాక	13-19
	పోక	13-32
వోర్నుకల్	రాక	15-40
	పోక	15-58
బెజవాడ	రాక	18-56
20 మిక్సడ్		23-12
		1-42
19 మిక్సడ్		2-45
		5-25

18 మిక్సడ్		
డోర్నకల్	పోక	9-50
భద్రాచలం రోడ్డు	రాక	12-07
17 మిక్సడ్		
భద్రాచలం రోడ్డు	పోక	13.22
డోర్నకల్	రాక	15-45
16 మిక్సడ్		
డోర్నకల్	పోక	10.35
సింగరేణి కాలరీస్	రాక	12-00
15 మిక్సడ్		
సింగరేణి కాలరీస్	పోక	13-10
డోర్నకల్	రాక	14-20

పూర్తి రాకపోకల కాలములకు స్టేషనులలో నుండు పెద్ద టైంటేబుల్ చూడుడు.

బై ఆర్డర్.

Golkonda Patrika

Volu 16 — No 79 | Published on every Monday and Thursday — Hyderabad Dn | 16—2—1942

ఇండియాకు చియాంగ్ కైషేక్ గారి రాక

ఫిబ్రవరి ౧౦వ తేదిన ఉదయమున చైనానాయకుడగు మార్షల్ చియాంగ్ కైషేక్ గారును, వారి పత్నియు మరికొందరు అనుచరోద్యోగులును ఢిల్లీకి వచ్చినారు. ...

సేట్ జమ్నాలాలు బజాజుగారి మరణము

సంక్షిప్త జీవితచరిత్రము

చైనా నియంతతో భారతీయనాయకుల సంభాషణలు

సావర్కార్ స్వాగత సందేశం

కాంగ్రెసు అధ్యక్షుని సంభాషణ

వైస్రాయి కార్యవర్గ సభ్యులతో మార్షల్ సంప్రదింపులు

మళ్లీ సమావేశం జరుగుతుంది

నరేంద్రమండలి అధ్యక్షుడు

కొరకు లక్ష్యమవడానికి చైనా నాయకుడు ప్రస్తుత ప్రయత్నాలద్వారా ఎంతవరకు ఇండియాపట్ల బ్రిటిషు ప్రభుత్వవైఖరిని మార్చగలుగుతారో కనిపెట్టిన మీదటే గాని తెలియదు.

మార్షల్ చంగుకైషేకు ఇండియాలో అనేక ప్రదేశాలు దర్శిస్తారట.

యుద్ధ మంత్రివర్గమందు భారతదేశ ప్రతినిధి ఏర్పాటు ఆలోచన

బ్రిటిషుయుద్ధ మంత్రివర్గమందును, పసిఫిక్ కౌన్సిలులోను సమితియందు ఆస్ట్రేలియా మున్నగు డొమినియనులవలెనే భారతదేశమునకు కూడ ఒక ప్రతినిధిని ఏర్పాటుచేయుట న్యాయమని శామతించితిమనియు అందువల్ల మీరడిగినట్లైనచో ప్రతినిధిని పంపించవచ్చుననియు బ్రిటిషు ప్రభుత్వము వారు ఇండియా ప్రభుత్వమువారికి వ్రాసినారు.

మహారాష్ట్ర విద్యాపీఠ స్థాపనాలోచన

మహారాష్ట్ర దేశమునకుగాను విద్యాపీఠము నేర్పాటుచేయు విషయమునుగురించి విచారణచేసి అభిప్రాయము తెలుపుటకై బొంబాయి ప్రభుత్వమువారు రైట్ ఆనరబుల్ యం.ఆర్. జయకర్ గారి అధ్యక్షతన ... సభ్యులుగల ఒక సమితిని నియమించినారు- దానికి కార్యదర్శి, సభ్యులలో నొకరగు జి.డి. పాఠక్ గారు.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L